# ప్రజా సేవలో అలుపెరుగని ప్రయాణం

### నిరంతరం జనంతో మమేకమవుతూ..ఖమ్మం అభివృద్ధికి కొత్త దిక్సూచి

### ఇదీ.. ఎంపీ రఘురాం రెడ్డి ఘన ప్రస్థానం

**ఖమ్మం, జూన్ 24 (సూర్యోదయ వార్త )**

పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఒక కొత్త దార్శనికతతో, ప్రజా ఆకాంక్షలే పరమావధిగా సాగుతున్న ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రస్థానం సరిగ్గా రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. జూన్ 25 (గురువారం)తో ఆయన తన పదవీ కాలంలో ఒక మైలురాయిని దాటనున్నారు. గడిచిన 24 నెలల కాలంలో, ఒక రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా.. సామాన్యుడి కష్టాల్లో భాగస్వామి అవుతూ.. నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర స్థాయిలో గళమెత్తుతూ.. ఆయన ఒక నిబద్ధత కలిగిన ప్రజా ప్రతినిధిగా చెరగని ముద్ర వేశారు. తనదైన శైలిలో ఎక్కడా రాజీ పడకుండా పార్లమెంట్ లో ప్రజల గళాన్ని వినిపిస్తున్న ఎంపీగా ప్రత్యేక గుర్తింపు పొందారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 6.45 కోట్లకు పైగా పేదలకు ఆరోగ్య భరోసా ఇచ్చి...?రైల్వేలు, జాతీయ రహదారులు, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనలపై కేంద్రంతో నిరంతర సమన్వయం చేసుకుంటూ.. పార్లమెంటులో రికార్డు స్థాయి హాజరుతో...ఎంపీగా రఘురాం రెడ్డి గారు  అత్యంత చురుగ్గా వ్యవహరిస్తున్నారు.

పార్లమెంట్ సమావేశాల్లో ఎప్పుడూ ముందంజే..130 ప్రశ్నలతో ప్రజా గళం వినిపించిన ఎంపీ..

మొత్తం ఏడు సమావేశాల్లోనూ హాజరై, సగటున 78.5% హాజరును నమోదు చేశారు. సభలో మొత్తం 130 ప్రశ్నలను (6 స్టార్డ్ , 112 అన్‌స్టార్డ్, 377 నిబంధన కింద 12) సంధించి నియోజకవర్గ సమస్యలపై కేంద్రాన్ని నిలదీశారు.

#### ఖమ్మ, భద్రాద్రి కొత్తగూడెం సమస్యలపై అనేక చర్చలు

కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ పునరుద్ధరణ కోసం ఆర్థిక సాయం కోరడం, ఆంధ్రాలో కడుతున్న పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపునకు గురవుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని నినదించారు.

- ఉభయ జిల్లాలో మిర్చి రైతుల ఇబ్బందులు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. క్షణికావేశంలో అనేకమంది గడ్డి మందు (పారాక్వాట్) తాగి ప్రాణాలు కోల్పోతున్నారని, దీనిని నిషేధించాలని కోరారు.
- ప్రఖ్యాత నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని, సత్వర నిధుల కేటాయింపుతో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.
- నియోజకవర్గ మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఎంపీ రఘురాం రెడ్డి పలువురు కేంద్ర మంత్రులతో సంప్రదింపులు జరిపారు.
- నవంబర్ 27, 2024న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఖమ్మం-విజయవాడ నేషనల్ హైవే పనులు, కొత్తగూడెం జాతీయ రహదారి మరియు డోర్నకల్-మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్‌మెంట్ మార్పులపై చర్చించారు.
- డిసెంబర్ 4, 2024న రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ ను కలిసి డోర్నకల్-మిర్యాలగూడ లైన్ మరియు ఇతర రైల్వే సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.
- కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనలపై.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI) బృందంతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేయించారు.

అభివృద్ధి నిధులు - మౌలిక వసతుల కల్పన గణాంకాలు



పార్లమెంటరీ నియోజకవర్గంలో మౌలిక వసతుల మెరుగుదలకు ఎంపీ రఘురాం రెడ్డి తన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నారు. ఎంపీ లాడ్స్ (MPLADS): రూ. 9.42 కోట్ల నిధులు, -ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ (MGNREGS): రూ. 18 కోట్ల నిధులు, ?ఎస్.డి.ఎఫ్ (SDF): రూ. 4 కోట్ల నిధులను వెచ్చించారు.

మౌలిక పనులు అనేకం : జిల్లాలో సుమారు 176 పనులను చేపట్టారు. ఇందులో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, మరియు చేతిపంపుల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ?ఖానాపురం వద్ద రూ. 3.47 కోట్లతో కొత్త వంతెన నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపారు.

సీఎంఆర్ఎఫ్ భరోసా లో తెలంగాణలో ముందంజ..

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. ఖమ్మం ఎంపీ సిఫారసుతో రాష్ట్రంలోనే మిగతా ఎంపీలు అందరికంటే ఇక్కడ సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఇప్పటివరకు 1,864 మంది లబ్ధిదారులకు రూ. 5,65,81,500 విలువైన సాయం అందించారు.

అత్యవసర వైద్య చికిత్స కోసం ముందస్తుగా మంజూరు చేసే ఎల్‌ఓసీ లను 41 మందికి కేటాయించగా.. రూ. 79,80,000 నిధులను పంపిణీ చేశారు.

#### -నిబద్ధతే ఆయుధంగా..

అభివృద్ధి, ప్రజాసేవే పరమావధిగా సాగుతున్న రఘురాం రెడ్డి గారి ప్రస్థానం, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను మరింత ప్రగతి పథంలో నడిపిస్తుందని ప్రజలు భావిస్తున్నారు. ఈ రెండేళ్ల కాలంలో ఆయన చూపిన చొరవ నియోజకవర్గంలో నూతన శకానికి నాంది పలుకుతోంది.













